జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం

గురువారం | 9 | జులై | 2026 • పేజీలు : 7

## కేంద్ర సెక్రటరీ (కోఆర్డినేషన్) నిర్వహించిన విసిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- తెలంగాణలో చేపట్టిన నీటి పారుదల, రైల్వే ప్రాజెక్ట్ ల పెండింగ్ భూసేకరణ అంశాలపై సమీక్ష
- కాజీపేట–విజయవాడ మూడో రైల్వే లైన్ భూసేకరణపై సమీక్ష
- కాజీపేట–విజయవాడ మూడో రైల్వే లైన్ ప్రాజెక్టులో ఖమ్మం జిల్లాలో పెండింగ్ భూసేకరణ పూర్తయినట్లు వెల్లడి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** న్యూఢిల్లీ కేబినెట్ సెక్రటేరియట్ నుండి సెక్రటరీ (కోఆర్డినేషన్) మనోజ్ గోవిల్ బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్

మిగతా 2 లో...





# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జూలై 10న సీఎం సభకు భారీగా రైతులు తరలి వచ్చేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలి
- త్రాగునీరు, ఆహారం, వైద్య సౌకర్యాలు కల్పించాలి
- ప్రోటోకాల్, భద్రత, పార్కింగ్ ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** ఈ నెల 10వ తేదీన ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు.బుధవారం రాత్రి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో డిప్యూటీ సీఎం సమగ్రంగా సమీక్షించారు.డిప్యూటీ సీఎం భట్టి విక్ర

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మార్క మల్లు మాట్లాడుతూ రైతు భరోసా పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం రికార్డు సమయంలో రూ. 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో రైతులు హాజరయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రతి గ్రామం నుంచి ఎంతమంది రైతులు హాజరవుతారు, వారిని ఏ మార్గంలో ప్రయాణించాలి అనే అంశాలను ముందుగానే ఖరారు చేసి అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామం నుంచి రైతులు తరలివచ్చేందుకు ఆర్టీసీ బస్సులు తప్పని సరిగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండలాల వారీగా వాహనాల పార్కింగ్ ప్రదేశాలను నిర్ణయించి, సభా ప్రాంగణానికి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను

మిగతా 2 లో...

## రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- రైతులు భారీగా తరలి రావాలి.
- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ .




**కారేపల్లి, జూలై 8, ప్రజా జ్యోతి:** ఈ నేల పదో తారీఖు శుక్రవారం చింతకాని మండలం జగన్నాధపురం x రోడ్ లోజరిగే రైతుఆశీర్వాద సభనువిజయవంతం చేయాలనీ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు,సింగరేణి మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులతో అప్పయిగూడెం రైతు వేదికలో బుధవారం సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక హాజరై ఆయన మాట్లాడుతూ అందరు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ సభను విజయవంతం చేయాలనీ కోరారు, రైతులకు చెప్పిన మాట ప్రకారం ఖరీఫ్ సీజన్ లో రైతుబందుపెట్టుబడి సహాయాన్ని వారి వ్యక్తిగతఖాతాలకు జమచేయడంజరుగుతుందని పేర్కొన్నారు. రైతుని రాజు చేయాలని ఉద్దేశంతో రైతు ఆశీర్వాద సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో రైతులకు వ్యవసాయ విధివిధానాలపై పలు సూచనలు సలహాలను తెలియజేయడము రాష్ట్రంలో రైతులకు ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి సహాయ సహకారము వివరించడం జరుగుతుంది, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల

మిగతా 2 లో...

## పేదల పాలిట దైవం మన వైయస్సార్ ఎమ్మెల్యే రాగమయి

### ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**సత్తుపల్లి జూలై08(ప్రజా జ్యోతి)** పేదల పాలిట ప్రత్యక్ష దైవం మన వైయస్ రాజశేఖర్ రెడ్డి అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం దివంగత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదిన వేడుకలను పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల ఆయన విగ్రహం వద్ద వేడుకలు



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. భారీ కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు

మిగతా 2 లో...

## గంజాయి పై ప్రత్యేక నిఘా

- సారా చుక్క లేకుండా చేయటమే లక్ష్యం
- ఎక్సైజ్ డిప్యూటీ కమీషనేర్ వి.సోమిరెడ్డి.

**నేలకొండపల్లి, జూలై 8 ప్రజా జ్యోతి:** గంజాయి రవాణా లేకుండా జిల్లా సరిహద్దులలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వి.సోమిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రారంభం కు సిద్ధంగా ఉన్న నేలకొండపల్లి ఎక్సైజ్ కార్యాలయం భవనం ను సందర్శించారు.ప్రారంభం కు.సంబంధించిన ఏర్పాట్లు ను పరిశీలించారు. తక్షణమే సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, వారం రోజులలో ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి




మిగతా 2 లో...

# రైతు ఆశీర్వాద సభ.. విజయవంతం చేయండి

- రెండు లక్షల మంది ప్రజలతో భారీ బహిరంగ సభ
- ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో భారీ ఏర్పాట్లు



**చింతకాని జులై 08ప్రజాజ్యోతి :** పత్రికా సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్‌రోడ్–జగన్నాధపురంలో ఈ నెల 10వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న,రైతు ఆశీర్వాద బహిరంగ సభను చారిత్రాత్మక విజయంగా నిలపాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర రావు రైతాంగానికి,కాంగ్రెస్ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు.జగన్నాధపురం గ్రామ ఉపసర్పంచ్ అలవాల శ్రీదేవి నివాసంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ,రాష్ట్రరైతాంగ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే వేదికగా ఈ సభ నిలవనుందని పేర్కొన్నారు.ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానుండగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో ఈ సభకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, వివిధ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో రైతులు హాజరుకానున్నారని వెల్లడించారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రైతు సంక్షేమాన్ని ప్రభుత్వ పాలనలో కేంద్రబిందువుగా నిలిపి, సాగునీరు, నాణ్యమైన విద్యుత్, పెట్టుబడి సాయం,మార్కెటింగ్ సౌకర్యాల కల్పన,రైతు సంక్షేమ పథకాల సమర్థ అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని కొనియాడారు. రైతు సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ రాష్ట్ర రైతాంగానికి ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు.రైతు సంక్షేమ పథకాల సమర్థ అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అర్హులైన రైతులకు ఎకరానికి రూ.6,000 చొప్పున రైతు భరోసా ఆర్థిక సహాయాన్ని అందజేస్తోందని తెలిపారు. రైతు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతు సమస్యల పరిష్కారంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చూపుతున్న చొరవ రాష్ట్ర రైతాంగానికి ఎంతో భరోసానిస్తోం దనిఅన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా పలు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే సందేశాన్ని ఈ రైతు ఆశీర్వాద సభ రాష్ట్రానికి అందించబోతుందని తెలిపారు.రైతే దేశానికి వెన్నెముక అని, రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాదని పేర్కొంటూ,చింతకాని మండలంతో పాటు పరిసర ప్రాంతాల రైతులు,కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు కుటుంబ సమేతంగా భారీ సంఖ్యలో తరలివచ్చి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పత్రికా సమావేశంలో... గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు& జిల్లా మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమిటీ బందెల నాగార్జున, ఎస్కే కాసిం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవింద రావు,జోన్ ఇన్చార్జిలు ఆలస్యం బసవయ్య,వంగూరి రమేష్,కంచెం కోటేశ్వరరావు,కుక్కల వెంకటేశ్వర్లు, మండల యువజన కంచమర్తి రామకృష్ణ, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల,నెల్లూరి రమేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోలికొండ రామారావు,యం నాగేశ్వరావు,కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి రమేష్,తన్నీరు పుల్లయ్య,తోటకూరి సైదేశ్వరావు, గుడిపూడి నరసింహారా వు, సింగ్ కిషోర్,కాంగ్రెస్ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు వజ్రాల వెంకటేశ్వర్లు,మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అరువూరి వెంకటేశ్వర్లు, ఉప ఉపాధ్యక్షులు యరామల ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షులు ఎరుకల వెంకటేశ్వర్లు, గామిడి ప్రసాద్,అలవాల నాగేశ్వరావు, కాశీమల శ్రీను,ఎస్ కే సైదా, మగ పోతుల సురేష్, తూము వెంకన్న, కృష్ణకొత్తపల్లి హరీష్,తదితరులు పాల్గొన్నారు

## మంగాపురం తండా రూపురేఖలు మారుస్తా

- మంగాపురం తండా సర్పంచ్ ధీరావత్ అశోకా రాణి



**నేలకొండపల్లి, జూలై 8 ప్రజా జ్యోతి:** మంత్రి శ్రీనివాస్ రెడ్డి చొరవ తో మంగాపురం తండా పంచాయతీని రూపురేఖలు మార్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ దీరావత్ అశోక రాణి పేర్కొన్నారు. మండలం లోని. మంగాపురం లో నూతనంగా మంజూరైన సీసీ రోడ్ల కు బుధవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... పంచాయతీల అభివృద్ధికి మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కార్యచరణ రూపొందించారని పేర్కొన్నారు. గత పదేళ్లలో అభివృద్ధి ని బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పడేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత నే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తో పాలేరు నియోజకవర్గం లో పనులు శర వేగంగా సాగుతున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తారన్నారు. గుడిసె లేని గ్రామాలను తయారు చేయటమే మంత్రి శ్రీనివాసరెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతీ రహదారి కి బీటీ, సీసీ లు వేయటమే ప్రభుత్వం ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కారేపల్లి, జూలై 8, ప్రజా జ్యోతి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి దివంగత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జన్మదిన వేడుకలను సింగరేణి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సినిమా హాల్ సెంటర్ లో ఆయన విగ్రహం వద్ద పూలమాలతో నీవాళ్ళు అర్పించి, అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా వైయస్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తినాయక్, జిల్లా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లానాయకులు తలారి చంద్రప్రకాష్,సురేందర్ మనియర్, గూగులోత్ భీముడునాయక్,విష్ణువర్ధన్ రెడ్డి,సర్పంచ్ లు మేదరిటోనీ, బానోత్ హీరాలాల్,వాంకుడోత్ హనుమంతరావు నాయకులు మాజీ ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, హనీఫ్, బొల్లా రమేష్ తాజుద్దీన్, రూప్లనాయక్, నాగులు, వెంకటేశ్వర్లు ఈర్య,షఫీ,చాంద్ పాషా వినోద్, దేవుసింగ్, యాకుబ్ అలీ, సంగు, షేరు, గాంధీతదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**నేలకొండపల్లి, జులై 8 ప్రజా జ్యోతి:** ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్.వై.ఎస్.రాజశేఖర్రెడ్డి జయంతి ని బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల విగ్రహాలకు పాలాభిషేకం, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మరి కొన్ని చోట్ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. నేలకొండపల్లి లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, రేగూరి వాసవి, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. కోనాయిగూడెం లో జరిగిన కార్యక్రమంలో గ్రామ కమిటి అధ్యక్షుడు పాకనాటి కన్నారెడ్డి. ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురంలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

- ముఖ్య అతిథులుగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్,



**చింతకాని జులై 08ప్రజాజ్యోతి :** మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రైతు బాంధవుడు, పేదల పెన్నిధి, దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకుని చింతకాని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో బుధవారం ఘనంగా జయంతి వేడుకల నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పుష్పాంజలి ఘటించి, వైఎస్సార్ ప్రజా సంక్షేమ పాలనను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్, పేదలకు గృహాలు వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా డాక్టర్ వైఎస్సార్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.ప్రజల సంక్షేమమే పరమావధిగా భావించి పాలించిన ఆయన ఆశయాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని పేర్కొన్నారు.వైఎస్సార్ చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత చేరువై సేవ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో....గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న, ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి,జోన్ ఇంచార్జి లు మడుపల్లి భాస్కర్, బందెల నాగార్జున, ఆలస్యం బసవయ్య,వంగూరి రమేష్,కంచెం కోటేశ్వరరావు, కొప్పుల గోవిందా రావు, ఎస్కే కాసిం,కుక్కల వెంకటేశ్వర్లు, మండల యువజన కంచమర్తి రామకృష్ణ, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల,కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి రమేష్, తన్నీరు పుల్లయ్య,తోటకూరి సైదేశ్వ రావు, గుడిపూడి నరసింహారావు,సింగ్ కిషోర్,కాంగ్రెస్ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు వజ్రాల వెంకటేశ్వర్లు,ఉప ఉపాధ్యక్షులు యరామల ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షులు ఎరుకల వెంకటేశ్వర్లు, గామిడి ప్రసాద్,అలవాల నాగేశ్వరావు, కాశీమల శ్రీను, ఎస్ కే సైదా, మగ పోతుల సురేష్, తూము వెంకన్న,కృష్ణ కొత్తపల్లి హరీష్, తదితరులు పాల్గొన్నారు

## చింతకానిలో ముమ్మరంగా ఎస్ఐఆర్ కార్యక్రమం

- పరిశీలన చేసిన జిల్లా బీఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్



**చింతకాని జులై 08 ప్రజాజ్యోతి :** చింతకాని గ్రామంలో ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్ ) కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు మంకెన రమేష్ 83వ బూతులో బిఎల్ఓ లతో కలిసి ఓటర్ మ్యాపింగ్ విధానాన్ని పరిశీలించారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటర్ లిస్టులో పేరు వచ్చే విధంగా బిఎల్ఓ కి బీఎల్ఎ లు సహకరించాలని సమన్వయంగా పనిచేయాలని చింతకాని మండలంలో బి ఆర్ఎస్, బిఎల్ ఏ కోరడం జరిగింది. గ్రామాలలో ప్రతి ఒక్కరికి ఓటు వచ్చే విధంగా చూడాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ చింతకాని 83వ త్ బిఎల్ఎ జరగబోయిన కృష్ణ గ్రామ నాయకులు పాల్గొన్నారు.మాజీ ఎంపీపీ పొనుగోటీ రత్నాకర్ మాజీ చిన్నకేశవ స్వామి చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు బీఆర్ ఎస్ చింతకాని అధ్యక్షుడు పటాన్ షబ్బీర్ ఖాన్ పొద్దుటూరు గ్రామ అధ్యక్షుడు పాపిని రంగారావు ఆకులు చంద్రయ్య పరశురాం పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభ పోస్టర్ ఆవిష్కరణ ప్రచారానికి శ్రీకారం



**చింతకాని జులై 08ప్రజాజ్యోతి :**మండలంలోని చిన్నమండవ గ్రామంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ పోస్టర్‌ను గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల ఖాతాల్లో నేరుగా రైతు భరోసా నిధులను జమ చేసి రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమే అని కొనియాడారు.రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని,ప్రతి రైతు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.రైతుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో... చింతకాని మండల సేవా దళ్ అధ్యక్షులు పర్చ గాని సతీష్,గుండ్ల వెంకటేశ్వర్లు కాశీమాల అశోక్ అన్న పోగు సీతారాములు గుండ్ల బాబు గంగాధరీ.పుల్లయ్య రామకృష్ణ ప్రవీణ్, రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రైతు ఆశీర్వాద సభ ప్రచారాన్ని ఉత్సాహంగా ప్రారంభించారు.

## రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయండి

- **నాగులవంచ సర్పంచ్ నారగాని రాంబాయి**



**చింతకాని జులై 08ప్రజాజ్యోతి :**ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని సర్పంచ్ రాంబాయి గారు ఒక ప్రకటన లో కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు ఋణమాఫీ, రైతు బంధు 9 వేల కోట్లు, పలు సంక్షేమ పథకాలు అందించిన ప్రజాప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఎంతోమంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించినటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీదని కొనిఆడారు అదేవిధంగా గత పది సంవత్సరాల నుంచి అందించినటువంటి రేషన్ కార్డులను ప్రభుత్వం ఏర్పడంగనే ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఎన్నో పథకాలను ప్రజా ప్రభుత్వంలో నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

## ప్రజల హృదయాల్లో నిలిచిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి

- **కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి.**



**కారేపల్లి, జూలై 8, ప్రజా జ్యోతి:**కారేపల్లి, జూలై 8, ప్రజా జ్యోతి:స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాలలో గూడు కట్టుకున్న మహానుభావుడు అని కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు అన్నారు. సింగరేణి మండల కేంద్రం లో బుధవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను సినిమా హల్ సెంటర్ లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూల మాల వేసి, కేకే కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇమ్మడి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడు అని ఆయన అన్నారు. వైయస్సార్ హయంలో ఎలా అయితే ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారో అదేవిధంగా ప్రస్తుతం ఎ .రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న ప్రజా సం క్షేమ ప్రజా ప్రభుత్వం రెండవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు. తోగర శ్రీను.గూగులోతు సంతోష్ నాయక్.సర్పంచ్ హనుమంతరావు.కేతిమల సుధాకర్.రావుల వెంకీ.యర్నాగి సంపత్.హక్కుల జస్వంత్.జంగా వరుణ్. ఆవుల సాగర్.బజ్జతండ రవి.సూర్యతండ రవి. సోమందుల వెంకటేశ్వర్లు.రిక్షా సాంబ.గుండెబోయిన వినోద్ మడ్డెబోయిన మల్లేష్.మేకల సరిత.మెహబూబ్ పాషా. కిషోర్. నరేష్.శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి – పర్యావరణాన్ని కాపాడండి

- **ప్రతి ఇంటి నిర్మాణం లోనూ మొక్కకు స్థలం తప్పనిసరి చేయాలి**
- **ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలు**
- **మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి**



"మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి.ప్రకృతి నుండి లభించే అమూల్యమైన ఆక్సిజన్‌ను ఉచితంగా పొందండి.ప్రస్తుత ఆధునిక కాలంలో కాంక్రీట్ వనాలు పెరిగిపోతూ, పచ్చని చెట్లు అంతరించిపోతున్న తరుణంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, పర్యావరణ సమతుల్యత,మున్సిపల్ నిబంధనలలో మార్పులు, ప్రజల సామాజిక బాధ్యతలు ఇంటి పర్మిషన్లలో 'మొక్కల స్థలం' నిబంధన పెట్టాలి.అభివృద్ధి పేరిట బిల్డింగులు, అపార్ట్‌మెంట్లు కట్టాలంటే చెట్లను నరికివేయడం సర్వసాధారణంగా మారిందని అయితే, చెట్లను తొలగించిన చోట తిరిగి మొక్కలు నాటడం మన ప్రాథమిక విధి కావాలి.మున్సిపల్ అధికారులు,ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు (పర్మిషన్లు) ఇచ్చే అధికారులు ఇకపై కొత్త నిబంధనలను అమలు చేయాలి. ప్రతి ఇంటి నిర్మాణ ప్లాన్‌లో కనీసం ఒకటి లేదా రెండు గజాల స్థలాన్ని ఖచ్చితంగా మొక్కలు నాటడానికి కేటాయించేలా నిబంధనలు విధించాలి. ఆ స్థలంలో మొక్క నాటితేనే భవన నిర్మాణాలకు పూర్తి అనుమతులు ఇచ్చేలా చట్టాలను కఠినతరం చేయాలి.ఈ విధమైన మున్సిపల్ నిబంధనల వల్ల ప్రతి ఇల్లూ పచ్చదనంతో నిండిపోతుందని,పట్టణాలు కాంక్రీట్ జంగిల్‌గా మారకుండా కాపాడుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.వేడుకల్లో మొక్కలు నాటడం సంస్కృతిగా మారాలి. మనుషులు తమ జీవితంలో పుట్టినరోజులు,పెళ్లిరోజులు,పండుగలు, లేదా మరేదైనా శుభకార్యాలను ఎంతో హంగు,ఆర్భాటాలతో, లక్షల రూపాయలు ఖర్చు చేసి జరుపుకుంటారని ఆయా వేడుకల సందర్భాల్లో ఒక మొక్క నాటండి.అదే రోజు ఒక చిన్న మొక్కను నాటితే పర్యావరణాన్ని మనం ఎంతో వృద్ధి చేసినవాళ్లమవుతామ్.ప్రతి ఒక్కరూ తమ జీవితంలోని ముఖ్యమైన రోజున ఒక మొక్క నాటడాన్ని ఒక బాధ్యతగా, ఒక సంస్కృతిగా అలవర్చుకోవలి.ఆ మొక్క ఎదుగుతున్న కొద్దీ ఆయా వేడుకల జ్ఞాపకాలు సజీవంగా ఉంటాయని, అదే సమయంలో సమాజానికి స్వచ్ఛమైన గాలిని అందించిన తృప్తి కలుగుతుంది.ఈనాటి మొక్కలే.. రేపటి వృక్షాలు!ఈనాడు మనం నాటే చిన్న మొక్కలే, రేపు రాబోయే తరాలకు జీవనాధారమైన మహా వృక్షాలుగా మారుతాయి.ప్రకృతి మనకు అందిస్తున్న ఉచిత ఆక్సిజన్‌ను కాపాడుకోవాలంటే చెట్లను పెంచడం మినహా మరో మార్గం లేదు. గ్లోబల్ వార్మింగ్,అకాల వర్షాలు, ఎండల తీవ్రత వంటి ప్రకృతి వైపరీత్యాల నుండి భూమిని రక్షించుకోవడానికి వృక్షో రక్షతి రక్షితః అనే సూత్రాన్ని ప్రతి ఒక్కసంస్థలు,యువత,ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజలు నడుం బిగించి,వర్షాకాలం ప్రారంభమైన ఈ శుభసమయం లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టి పర్యావరణాన్ని కాపాడుకుందాం.

**ప్రజా జ్యోతి పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో, టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్**

## ఇంటర్ విద్యార్థులకు వచ్చే నెల నుంచి మధ్యాహ్నం భోజనం

- **ప్రయోగాత్మకంగా మధిర, ఖమ్మం కాలేజీలలో ప్రారంభం**
- **జిల్లా ఇంటర్ విద్యాధికారి కె.రవిబాబు.**



**నేలకొండపల్లి, జూలై 8 ప్రజా జ్యోతి:**ఇంటర్మీడియట్ విద్యార్థులకు వచ్చే నెల నుంచి మధ్యాహ్నం భోజనం కార్యక్రమం ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవిబాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ను బుధవారం సందర్శించారు. తరగతి గదులకు వెళ్లి బోధన ను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య గురించి ఆధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లాలో ఇంటర్లో ఈ ఏడాది నమోదు సంఖ్య పెరిగిందన్నారు. జిల్లాలోని 21 ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ప్రస్తుతం ప్రథమ సంవత్సరంలో 2300మంది.:ద్వితీయ సంవత్సరం లో 2850 –మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందించినట్లు తెలిపారు. జిల్లాలో మదిర బమ్మం ప్రభుత్వ జూనియర్. కాలేజీలలో ప్రయోగత్మాకంగా మధ్యాహ్నం భోజనం కార్యక్రమం ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించిన టెండర్ల ను పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ కాలేజీలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పాఠశాలను తనీఖీ చేసిన డీఈఐఓ.. మండలంలోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను జిల్లా ఇంటర్ విద్యాధికారి ( మండల స్పెషల్ ఆఫీసర్ ) కె.రవిబాబు ఆకస్మికంగా తనీఖీ చేశారు. విద్యార్థులను వివిధ అంశాల పై అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు ఇంగ్లీషు పదాలను అనర్గళంగా పలకటంతో సంతృప్తి ని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభకు కు భారీగా తరలిరండి

- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్**



**బోనకల్, జూలై 8(ప్రజా జ్యోతి):**మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న రైతు సదస్సు, రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్ణాటి రాంకోటేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలు, రైతు అభివృద్ధి కార్యక్రమాలు, వ్యవసాయ శాఖ ఆధునిక సాంకేతికతలు, సాగులో నూతన విధానాలు,వ్యవసాయ యంత్రాల ప్రదర్శన, రైతులకు అందిస్తున్న ప్రభుత్వ సేవలు తదితర అంశాలను సదస్సులో ప్రదర్శించనున్నట్లు తెలిపారు.రైతుల సమస్యలకు పరిష్కార మార్గాలను వివరించడంతో పాటు, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించే వేదికగా ఈ సదస్సు నిలుస్తుందని పేర్కొన్నారు.మండల వ్యాప్తంగా ఉన్నరైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని, అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, భూక్య భద్రు నాయక్, నాయకులు ఎర్రంశెట్టి సుబ్బారావు, గూడా నర్సయ్య శాస్త్రి, కందుల పాపారావు వేణుగోపాల్ పాల్గొన్నారు.

# వ్యవసాయ సాగు సమస్యలపై శాస్త్రవేత్తలతో ముఖాముఖి

- ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు పిలుపు



**నేలకొండపల్లి, జూలై 8 ప్రజా జ్యోతి:** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు (ఎన్జీఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగే వ్యవసాయ సాగు సమస్యలపై శాస్త్రవేత్తలతో ముఖాముఖి అనే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు పిలుపునిచ్చారు. బుధ వారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో వరి, పత్తి పంటల సాగుపై వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ టి పావని(సీనియర్ సైంటిస్ట్), డాక్టర్ పి వాణిశ్రీ (విస్తరణ శాస్త్రవేత్త) రైతుల సందేహాలకు తగు సూచనలు, సలహాలు అందిస్తారన్నారు. ప్రసాద్ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వరి పత్తి పంటల సాగులు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులను వివరిస్తారన్నారు. ఉదయం 9 గంటల నుండి 12:00 వరకు జరిగే ఈ కార్యక్రమానికి రైతులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కెవి రామిరెడ్డి, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చా నర్సింహారావు పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభ ను విజయవంతం చేయాలి



**నేలకొండపల్లి, జూలై 8 ప్రజా జ్యోతి:** ఈ నెల 10 న జగన్నాధపురంలో జరిగే సీఎం రేవంత్రెడ్డి సభ ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మండలం నుంచి స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతుల ను తరలింపు విషయంలో ఆయా శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు తీసుకోవాలని సూచించారు. ప్రతీ బస్సు కు ఒక ఇంచార్జీని నియమించాలని సూచించారు. బస్సులు ప్రారంభం నుంచి తిరిగి గమ్యం చేరే వరకు ఇంచార్జీలు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. మండలం నుంచి పెద్ద ఎత్తున తరలించాలని సూచించారు. గ్రామాలలో గ్రామ దీపికలతో విస్తృతంగా ప్రచారం చేయించాలని సూచించారు. గురువారం జరిగే సమ్మేళనం కు మండలం నుంచి మూడు బస్సులు సిద్ధం చేసినట్లు తెలిపారు. కావునా రైతులు సకాలంలో బస్సు ల వద్దకు చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ కార్యదర్శి యం.శ్రీనివాసరావు, ఐకేపీ ఏపీఎం సురేందర్, మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ మందిర్ కు వైద్య పరికరాల వితరణ

- సర్పంచ్ కోరం కోటమ్మ



**కారేపల్లి,జూలై 8, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్(ఆయుష్మాన్ మందిర్) కు బాజుమల్లాయి గూడెం సర్పంచ్ కోరం కోటమ్మ వైద్య పరికరాలను బుధ వారం అక్కడి సిబ్బందికి వితరణ జేశారు.ప్రజలకు రక్త పోటు,గ్లూకోజ్ స్థాయి తెలుసుకునుటకు, ప్రజలకువైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు గాను బిపి,షుగర్ పరీక్షలకు సంబంధించిన పరికరాలను వితరణగా ఇచ్చినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఎం ఎల్ హెచ్ పి కళ్యాణి,ఏఎన్ఎంలు ముక్తి నాగమణి,ఉష,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొంగర లో మరో విగ్రహం లభ్యం





**నేలకొండపల్లి, జులై 8 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని కొంగర గ్రామంలో బుధవారం మరో విగ్రహం లభ్యమైంది. రఘునాధ్ భట్టర్ అనే రైతు పొలంలో మట్టి చదును చేస్తుండుగా... మంగళవారం 200 ఏళ్ల నాటి విగ్రహం బయటపడిన విషయం తెలిసిందే... అదే ప్రాంతంలో బుధవారం వ్యవసాయం పనులు చేస్తుండుగా శివుడు విగ్రహం బయటపడింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పురాతన కాలం నాటి విగ్రహం లభించిన చోట ఒక పెద్ద గ్రామంలో ఉండేదని...ఇంకా ఇక్కడ మరో 5 విగ్రహాలు ఉండే అవకాశం ఉందని పలువురు వేదపండితులు, అర్చకులు పేర్కొంటున్నారు. ఆ ప్రాంతం అంతా దేవాలయాలు, పెద్ద గ్రామం ఉంటుందని.. గ్రామస్తులు. చర్చించుకుంటున్నారు. అయితే ఈ ప్రాంతం ను పురావస్తు శాఖ. దేవాదాయ శాఖ అధికారులు సందర్శించి... పురాతన కాలం నాటి విగ్రహాలు, సంపద లభించే అవకాశాలు ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఒకే చోట రెండు పురాతన విగ్రహాలు లభ్యం కావటంతో స్థానికులు పెద్ద సంఖ్యలో చేరుకుని పూజలు చేస్తున్నారు.

## గంగుల శ్రీనుకు ఘన నివాళి

- నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు



**బోనకల్, జులై 08(ప్రజా జ్యోతి):** బోనకల్ గ్రామానికి చెందిన గంగుల శ్రీను గత కొన్ని రోజుల నుండి ఊపిరితిత్తుల బాధతో ఉంటూ మంగళవారం రాత్రి మృతి చెందారు. గంగుల శ్రీను మృతి చెందడం వారి కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మరణవార్త తెలుసుకున్న బోనకల్ బిఆర్ఎస్ నేతలు బుధవారం వారి నివాసానికి చేరుకుని గంగుల శ్రీను పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గంగుల శ్రీను ఆత్మకు శాంతి చేకూరాలని, వా రి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని నా యకులు ఆకాంక్షించారు.నివాళులు అర్పించిన వారిలో బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండపనేని సుధాకర్ రావు, గ్రామ శాఖ కార్యదర్శి తేళ్లూరి రమేష్, రెండో వార్డు సభ్యుడు మరీదు శేషు, మూడో వార్డు సభ్యుడు అంతోటి శ్రీను, నాయకులు అంతోటి రవి ప్రసాద్, మం ద నాగరాజు, గంగుల పుల్లయ్య, గంగుల నాగయ్య, చేబ్రోలు నాగరాజు, వరుగు నరసింహారావుతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులకు కౌన్సిలర్ శ్రీకారం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మిషన్ భగీరథ వాటర్ పైప్‌లైన్ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ మేరకు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు శ్రీరామ్ నగర్ ప్రధాన రహదారి నుంచి కార్ డెక్కర్ షోరూమ్ మీదుగా వార్డు చివరి వరకు కొత్త పైప్‌లైన్ ఏర్పాటు పనులకు బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు .ఆయన మాట్లాడుతూ...వార్డులో ప్రతి ఇంటికి నాణ్యమైన మిషన్ భగీరథ తాగునీరు అందేలా పైప్‌లైన్ విస్తరణ చేపడుతున్నట్లు తెలిపారు. పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు. స్థానిక ప్రజలు ఈ పనులు పూర్తయితే తాగునీటి ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహానేత వైయస్సార్ జయంతి వేడుకలు

- నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**బోనకల్, జూలై 8 (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను బుధ వారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని గ్రంథాలయం సెంటర్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య బాలకృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంక్షేమ చరిత్రను తిరగ రాసిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమమే లక్ష్యంగా వైయస్సార్ పరిపాలన సాగిందని అన్నారు. నాడు ఉచిత విద్యుత్, జల యజ్ఞం వంటి సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మించిన నాయకుడని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ బోనకల్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి, గ్రామ ఉపాధ్యక్షులు గుగులోతు వేణుగోపాల్, నాయకులు ఎర్రం శెట్టి సుబ్బారావు, పోటు వెంకటేశ్వర్లు, భాగం నాగేశ్వరరావు, భూక్యా సైదా నాయక్, పాసంగులపాటి కోటేశ్వరరావు, గోంగూర వెంకటి, యార్లగడ్డ శ్రీను, మంద హైమావతి, గోంగూర పద్మ, యార్లగడ్డ కృష్ణయ్య తదితర నాయకులు ఉన్నారు.



## లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కుల పంపిణీ




**కారేపల్లి,జూలై 8, ప్రజా జ్యోతి:** ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న సింగరేణి మండలానికి చెందిన లబ్ధిదారులకు బుధవారం ఖమ్మం పట్టణంలోని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ చేశారు. క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులు ఆర్థిక సహాయం చెక్కులను అందుకున్నారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో ఖరీదైన వైద్యం చేపించుకొని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎంతోమంది పేద,మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు.ఈ అవకాశాన్ని అర్హత కలిగిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,వివిధ మండలాలకు చెందిన నాయకులు,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడుకు సన్మానం



**నేలకొండపల్లి, జులై 8 ప్రజా జ్యోతి:** మండల పంచాయతీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు ను బుధవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ రేగూరి వాసవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.పలువురు మాట్లాడారు... మండలం లోని అన్ని పంచాయతీలలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోరకు కృషి చేయాలని కోరారు. అదే విధంగా పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు రేగూరి వాసవి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, సోమనబోయిన సాయినవీన్, ఆర్య వైశ్య సంఘం నాయకులు రేగూరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

## టీఎస్ యుటిఎఫ్ యూనియన్ లో చేరిన భీమవరం ఫిజికల్ డైరెక్టర్



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి గత 16 సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయుడుగా కొనసాగుతూ వివిధ సామాజిక సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఒక నిబద్ధత కలిగిన ఉపాధ్యాయునిగా మండలంలో అందరి టీచర్స్ కు సుపరిచితుడు అయినటువంటి ఇప్పటివరకు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం లో మాత్రమే ఉండి జడ్పీఎస్ఎస్ భీమవరం ఫిజికల్ డైరెక్టర్ నరాల సాంబశివారెడ్డి ఈరోజు టీఎస్ యుటిఎఫ్ నందు జాయిన్ అయ్యారు. ఎర్రుపాలెం మండలంలో జరుగుతున్న టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ మరియు జనరల్ ఫండ్ క్యాంపెన్లో భాగంగా ఈరోజు జరిగిన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, జిల్లా కార్యదర్సులు అనుమోలు కోటేశ్వరరావు, గుగులోతు రామకృష్ణ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంచర్ల శ్రీనివాసరావు నంద్రు వెంకటేశ్వరరావు ల సమక్షంలో టీఎస్ యుటిఎఫ్ సంఘ సభ్యత్వం తీసుకున్నారు. యుటిఎఫ్ విధానాలు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చేస్తున్న రాజీలేని పోరాటాలు మెచ్చి బుధవారం టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వం తీసుకోవడం జరిగింది. నరాల సాంబశివ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ నాయకుల సూచనలు సలహాల ప్రకారం మండలంలో టీఎస్ యుటిఎఫ్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు వారికి టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పక్షాన ఘన స్వాగతం పలికి వారి సంఘంలో చేరినందుకు ఉద్యమ అభినందనలు తెలియజేశారు.

## మాట నిలబెట్టుకున్న మనోహర్ బాబు

- చింతకాని గ్రామంలో సిసి రోడ్ల శంకుస్థాపన చేసిన కిలారు మనోహర్ బాబు

**చింతకాని జులై 08 ప్రజాజ్యోతి :** చింతకాని మండల కేంద్రంలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం బుధవారం చింతకాని గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. మనోహర్ బాబు మాట్లాడుతూ ఆనాడు ఎన్నికల హామీలు భాగంగా నేను గెలిచిన వెంటనే ఐదవ వార్డులో నివసిస్తున్న ప్రతి ఒక్క మట్టి రోడ్డును సిసి రోడ్డుగా మల్లు భట్టి విక్రమార్క సహకారంతో నిర్మిస్తానని వాగ్దానం చేయడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ఐదవ వార్డు కాలనిలో ఉన్న ప్రతి ఒక్క మట్టి రోడ్డు సిసి రోడ్డుగా మార్చడం జరుగుతుంది ఇచ్చిన మాటకు ఎప్పటికీ కట్టుబడి ఉంటామని గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో ఐదవ వార్డు మెంబర్ పొనుగోటి బాబు, గ్రామ నాయకులు కోలా నాగేశ్వరరావు, పొనుగోటి బాబురావు, పర్వాతలు, పొనుగోటి చిన్న రత్నాకర్, రంగచారి, చెన్నూరి నాగచారి పాల్గొన్నారు.

## గొప్ప మనసున్న నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

- సర్పంచ్ బొగ్గులు గోవర్ధన్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి బుధవారం వెంకటాపురం గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ బొగ్గుల, గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే గర్వించదగిన ముఖ్యమంత్రిలలో రాజశేఖర్ రెడ్డి ఒకరిని ఈనాడు పేద ప్రజలు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు పొందుతున్నారంటే ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ప్రధాన కారణమని గొప్ప మనసున్న నాయకుడు పేదల పక్షపాతి అని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, మరియు, మండల,కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్, వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రు వెంకటేశ్వరావు తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి
- మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పిలుపు
- ఈ నెల 10న జగన్నాథ పురంలో భారీ బహిరంగ సభ
- హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**మధిర ప్రజా జ్యోతి** రైతుల సంక్షేమమే లక్ష్యంగా, వ్యవసాయ రంగాన్ని పండుగలా మారుస్తున్న తెలంగాణ ప్రభుత్వం, ఈనెల 10వ తేదీన ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథ పురం (మత్కేపల్లి క్రాస్ రోడ్డు) వేదికగా ప్రతిష్ఠాత్మక 'రైతు ఆశీర్వాద సభ'ను నిర్వహిస్తోంది. ఈ మహా సభను చారిత్రాత్మక విజయం చేయాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు. బుధవారం మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర సర్కారు అనుసరిస్తున్న రైతు అనుకూల విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే ఈ సభ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ సభను దిగ్విజయం చేయడంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని ఆమె కోరారు. మధిర మండలం నుండి రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని, సభకు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో వ్యవహరించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకూ చేరవేయడం మనందరి బాధ్యత. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చాటి చెప్పేందుకే ఈ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నాం, అని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్, తలుపుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోన దని కుమార్, మాజీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, అంజన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు





**కల్లూరు, జూలై 08 : ప్రజా జ్యోతి** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ టౌన్ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో కల్లూరు ప్రధాన రహదారిపై నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు కట్ చేసే ప్రజలకు పులిహోర పంపిణీ చేశారు. అనంతరం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గురువులకు రొట్టెలు పళ్ళు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నాయకుల స్మరించుకుంటూ ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైఎస్ఆర్ కు నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోట్రు అర్జున్ రావు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్, కౌన్సిలర్లు పెద్ద బోయిన నరసింహారావు, కృష్ణ శెట్టి లక్ష్మికొండలరావు, యాస నాగమణి శ్రీకాంత్, బీరవల్లి మాధవ్ రావు, జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, గుండ్ల పుల్లారావు సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కీసర మోహన్ రెడ్డి, కొందూరు కిరణ్, కర్నాటి అప్పిరెడ్డి, పెద్ద బోయిన శీను, వైకుంఠపు శీను, యేసు రెడ్డి, మాడిశెట్టి శ్రీను, యంగల పెంటయ్య గురవయ్య, దామాల సురేష్, బాజీ, బైర్ల కాంతారావు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్



**కారేపల్లి, జూలై 8, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం బిక్యా తండా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు అజ్మీర వీరన్న మాతృమూర్తి అజ్మీర ఈరి ఇటీవల అనారోగ్యంతో మరణించినారు. బుధవారం ఆమె దశదిన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని, ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గిన్నేని శ్రీనివాసరావు, సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భానోత్ రామ్మూర్తి నాయక్, సర్పంచులు, మండల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన చావా రామకృష్ణ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని సకన వీడు గ్రామంలో బుధవారం నాడు కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మధిర ఏఎంసి చైర్మన్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు చావా రామ కృష్ణ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. గ్రామంలోని రామాల లక్ష్మణరావు మరియమ్మల దంపతులు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇంటిని నిర్మించారు. బుధవారం నాడు కుటుంబ సమేతంగా గృహప్రవేశం చేశారు. ఈ గృహప్రవేశానికి మండల కాంగ్రెస్ సీనియర్ నేత చావా రామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించినారు. ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవానికి మండల ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ఎం పి టి సి సభ్యులు రామకోటేశ్వరరావు ,వేమిరెడ్డి కృష్ణారెడ్డి పర్వతం వేణు చావా వెంకటేశ్వర రావు సూర్యదేవర రాజశేఖర్ చింతరాల శ్రీనివాసరావు రామాల వెంకటేశ్వర రావు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతు మేళా కు సర్వం సిద్ధం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- స్టాళ్లతో అధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన ప్రదర్శనలు
- చింతకాని మండలంలో నిర్వహించే రైతు మేళా ను రైతులు వినియోగించుకోవాలి
- నూతన వ్యవసాయ సాంకేతికత, యాంత్రీకరణ, ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక స్టాళ్లు
- జూన్ 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



**చింతకాని జులై 08ప్రజాజ్యోతి :** చింతకాని మండలంలోని జగన్నాథపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రైతు మేళా స్టాల్స్, స్టేజి, భోజనం వసతులు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.మత్కెపల్లి క్రాస్ రోడ్ వద్ద జూలై 9న నిర్వహించే రైతు మేళా కు సర్వం సిద్ధం చేశామని, స్టాళ్లతో అధునిక వ్యవసాయ పద్ధతుల ప్రదర్శనలను రైతులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపు నిచ్చారు. జూలై 10 మధ్యాహ్నం రెండు గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరాయన్నారు. కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తిచేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.బుధవారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి కార్యక్రమ ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్, రైతు మేళా స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రజల రాకపోకల మార్గాలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, విద్యుత్, సమాచార కేంద్రాలు తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి అంశం సమయానికి పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమ ప్రాంగణంలోని స్టాళ్లు,ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ స్థలాలు, ప్రజల రాకపోకల మార్గాలు, పారిశుధ్య ఏర్పాట్లు, తాగునీటి వసతులు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ రైతులకు విజ్ఞానం, సాంకేతికత, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ఒకే వేదికపై పరిచయం చేయాలనే లక్ష్యంతో రైతు మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాల ఉత్పత్తి, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాగు విధానాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రభుత్వ పథకాలపై వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.రైతులు కేవలం ప్రదర్శనలు మాత్రమే కాకుండా ఆధునిక వ్యవసాయ యంత్రాల పనితీరును ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పిస్తున్నామని, అధిక దిగుబడులు అందించే సాగు పద్ధతులు, నీటి పొదుపు సాంకేతికత, పంటల వైవిధ్యీకరణ, విలువ ఆధారిత వ్యవసాయంపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు,నిపుణులు రైతులతో ప్రత్యక్షంగా మమేకమై వారి సందేహాలను నివృత్తి చేసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాతో పాటు పరిసర రైతులు, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో రైతు మేళాకు హాజరై కొత్త సాంకేతికత, ప్రభుత్వ పథకాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రైతుల ఆదాయం పెంచే ఆధునిక వ్యవసాయ విధానాలను తెలుసుకునేందుకు ఈ మేళా చక్కని అవకాశమని చెప్పారు.రైతు మేళాకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, మరుగుదొడ్లు, భోజన వసతులు, వైద్య శిబిరాలు, సహాయ కేంద్రాలు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మహిళా రైతులు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జూలై 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు లక్షలాదిగా రైతులు,ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రతా ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాలు, అత్యవసర సేవలు, వైద్య బృందాలు, అగ్నిమాపక ఏర్పాట్లు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేసేలా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు.అనంతరం ముఖ్యమంత్రి సభకు వచ్చే వాహనాల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ట్రాఫిక్ రూట్ మ్యాప్‌లను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఏర్పాటును నాణ్యతతో, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్,విద్యుత్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ గ్రామంలో ఘనంగా వైఎస్ ఆర్ జయంతి వేడుకలు




**చింతకాని జులై 08ప్రజాజ్యోతి :** ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,వైఎస్ ఆర్ ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ,ఫీజు రీయింబర్స్‌మెంట్ ,ఇందిరమ్మ ఇళ్ల పథకం,జలయజ్ఞం వంటి సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని కొనియాడారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా ,ప్రజారంజక పాలన అందించిన మహానేతగా వైఎస్ ఆర్ చిరస్థాయిగా గుర్తుండిపోతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగులవంచ ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్,మండల నాయకులు అలస్యం బసవయ్య,అలస్యం సుధాకర్, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ మల్లంపల్లి నాగేశ్వరరావు,వార్డు మెంబర్లు చెట్టిపోగు నరేష్,గంథం ఇందిర–కృష్ణ,గురజాల జయకుమార్,దేవాలయ కమిటీ మెంబర్ వేముల కృష్ణ,మల్లంపల్లి సతీష్, నన్నాక నాగేశ్వరరావు, తన్నీరు వెంకటేశ్వర్లు,నెల్లూరి రమేష్ అలస్యం నరసయ్య, బాబు, జల్లా కామేశ్వరరావు, వంకాయలపాటి రమణ, కిలారి లక్ష్మీనర్సయ్య, కాకార్ల వీరయ్య, వేషాల సీతారాములు,గడిపూడి రమేష్,కందరబోయిన చిన్నసైదులు,నెల్లూరి ఆనందరావు,ఎల్లంపల్లి సీతారామయ్య,షేక్ నాగులు, దేశబోయి న శ్రీనివాసరావు, జల్లా ప్రసాద్, బాస కొటయ్య, గర్లపాటి కాంతారావు, గర్లపాటి సుదర్శనరావు, ఎరువు పూర్ణచంద్రరావు,మరికంటి విమోచనరావు, సిలివేరి వెంకన్న, భట్టు నారాయణ,మెట్టెల రామకృష్ణ, కొల్లి సురేష్, బైరు వెంకటబాబు,జల్లా పుల్లయ్య, తటుకూరి చిన్న,ఉల్లి కృష్ణమాచారి,కంభం రామచంద్రయ్య, వేషాల చిన్న సీతారాములు,మహిళా కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని వైఎస్ ఆర్ జయంతి వేడుకల్లో భాగస్వాములయ్యారు.

## కొత్తూరులో వైయస్సార్ జయంతి వేడుకలు



**సత్తుపల్లి జూలై08(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో స్వర్గీయ,మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి హాజరై, వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. కేక్ కటింగ్ చేసి, అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి,ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ, అభివృద్ధి పథకాలకు కేరాఫ్ వైయస్ అనే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేశారని, ఫీజు రియంబర్స్మెంట్, ఇందిరమ్మ ఇండ్లు, 108, 104 మంచి బృహత్తర పథకాలతో,యాక్సిడెంట్ అయిన వారిని లక్షల్లో ప్రాణాలు కాపాడిన ఘనత 108కి దక్కిందని తెలియజేశారు. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ఆయన వేసిన పునాది సంక్షేమ పథకాలు,నేటికీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, వార్డు మెంబర్లు,కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా పై పోలీసులు ఉక్కు పాదం

- ఆంధ్ర నుండి అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకున్న బోనకల్ పోలీస్ లు
- రెండు ట్రాక్టర్ల పై కేసు నమోదు

**బోనకల్, జులై 8(ప్రజా జ్యోతి):** అక్రమ ఇసుక రవాణాపై బోనకల్ పోలీసులు ఉక్కు పాదం మోపారు. ఆంధ్ర నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం సాయంత్రం బోనకల్ పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లింగాల గ్రామం నుండి పోలంపల్లి, చొప్పకట్లపాలెం, ముష్టికుంట్ల గ్రామం మీదుగా ఖమ్మం వెళుతున్న అక్రమ ఇసుక ట్రాక్టర్లను ముష్టికుంట్ల గ్రామం వద్ద పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుకున్న రెండు ట్రాక్టర్లు బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందినవిగా గుర్తించారు. పట్టుకున్న ట్రాక్టర్ల పై బోనకల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఈనెల18న ప్రత్యేక జాతీయ లోక్ ఆదాలత్

- సీనియర్ సివిల్ జడ్జి మీరా ఖాసిం సాహెబ్



**సత్తుపల్లి జూలై08(ప్రజా జ్యోతి )**తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ హైదరాబాద్ ఆదేశాల ప్రకారం,జులై 18న ప్రత్యేక జాతీయ లోక్ ఆదాలత్ ఉంటుందని సీనియర్ సివిల్స్ జడ్జ్ షేక్ మీరా ఖాసిం సాహెబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం బ్యాంక్ మేనేజర్, చిట్ ఫండ్ ఫైనాన్స్ కంపెనీ, ప్రతినిధులు అడ్వకేట్స్ తో కోర్టు ఆవరణలో సమావేశాన్ని ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో పెండింగ్ ఉన్న చెక్ బౌన్స్ కేసులో,138 ఎన్ ఐ యాక్ట్ కేసులో పరస్పర రాజి మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,కేసులు రాజీ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ బి ఎస్ ఎన్ సుమబాల, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ లావణ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవి, సీనియర్ న్యాయవాదులు విజయకుమార్, వెంకట్, వివిధ బ్యాంకుల మేనేజర్లు,చిట్ ఫండ్ ప్రతినిధులు, న్యాయవాదులు ఉన్నారు.